# 20

# తొందరగానున్న రాజు

## ఇశ్రాయేలు రాజైన యెహూ

## (2 రాజులు 9:1-10:36)

ఉపన్యాసమునకు యెహూ అసంభావ్యమైన అంశముగా కనిపిస్తాడు. పాతనిబంధనలో అతడు బహు ఉగ్రమైన వ్యక్తులలో ఒకడిగా కనిపిస్తాడు. ఇతని గురించి మాట్లాడుటలో మన సమయం గడుపుట ఎంతవరకు సమంజసం? మొదట, ఉత్తర దక్షిణ రాజ్యాల రెండింటి చరిత్రలో అతని ప్రాముఖ్యతను బట్టి, రెండవది, అతని జీవితము నుండి మనం నేర్చుకొనుటను బట్టి, ఇతని గురించి మాట్లాడాలి.

### యెహూ పని దేవుని నుండి కలిగినది

యెహు రాచరికపు కథకు నేపథ్యమును పునర్విమర్శన చేయుట ద్వారా మనం ప్రారంభిద్దాము. యూదా మంచి రాజైన యెహోషాపాతు ఇశ్రాయేలు రాజైన అహాబుతో వియ్యమంది (1 రాజులు 22:44) తన కుమారునికి (యెహోరాము) అహాజు యెజెబెలుల కుమార్తెయైన అతల్యానిచ్చి వివాహం చేశాడు (చూడు 2 రాజులు 8:16–18). తరువాత అహాబు సిరియనులతో జరిగిన యుద్ధమందు చంపబడ్డాడు. అతని తరువాత అతని కుమారుడు అహాజ్యా సింహాసనానికి వచ్చాడు (1 రాజులు 22:35–40), మరియు యెజెబెలు ఉత్తర రాజ్యములో పట్టపుదేవి అయింది. తరువాత అహాజ్యా తన మేడగది కిటికిలో నుండి పడి మరణించాడు (2 రాజులు 1:2). అతని తరువాత, అహాబు యెజెబెలుల మరొక కుమారుడైన యెహోరాము ("యోరాము" అని కూడ పిలువబడ్డాడు; 2 రాజులు 1:17) రాజయ్యాడు.

యెహోషాపాతు అనేక సంవత్సరాలు యూదా రాజుగా కొనసాగాడు. ఆ తరువాత అతల్యాను వివాహం చేసుకొనిన అతని కుమారుడు యెహోరాము (ఇశ్రాయేలు సమకాలీన రాజు పేరు కూడ అదే) అతనికి మారుగా రాజయ్యాడు. యెహోరాము, అహాబు యెజెబెలుల కుమార్తెను చేసుకొనుట వలన "యెహోవా దృష్టిలో చెడుతనము జరిగించాడు." ఈ విషయాన్ని బైబిలు దృఢపరుస్తుంది:

> అహాబు కుమారుడును ఇశ్రాయేలువారికి రాజునైన యెహోరాము ఏలుబడిలో అయిదవ సంవత్సరమందు యెహోషాపాతు యూదా రాజైయుండగా యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలనారంభించెను. అతడు ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడైయుండి యెరూషలేమందు ఎనిమిది సంవత్సరములు ఏలెను. అతడు *అహాబు కుమార్తెను పెండ్లి చేసికొని యుండెను గనుక అహాబు కుటింబికుల వలెనే ఇతడును ఇశ్రాయేలు రాజులు ప్రవర్తించినట్లు ప్రవర్తించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను* (2 రాజులు 8:16–18; నొక్కి చెప్పుటనాది).

యెహోరాము చనిపోయినప్పుడు, అతని కుమారుడు యెహోషాపాతు మనమడు అయిన అహజ్యా అతనికి మారుగా రాజయ్యాడు (2 రాజులు 8:24) తద్వారా అతని తల్లియైన అతల్యా పట్టపుదేవి అయింది. అహాజ్యా పరిపాలనా సారాంశం 2 రాజులు 8:24-27లో ఇవ్వబడినది:

> యెహోరాము తన పితరులతో కూడ నిద్రించి తన పితరుల సమాధిలో దావీదు పురమందు పాతి పెట్టబడెను. అతని కుమారుడైన అహజ్యా అతనికి మారుగా రాజాయెను.
>
> అహాబు కుమారుడు ఇశ్రాయేలు రాజునైన యెహోరాము ఏలుబడిలో పండ్రెండవ సంవత్సరమందు యూదా రాజైన యెహోరాము కుమారుడైన అహజ్యా యేల నారంభించెను. అహజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్లవాడై యుండి యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను. అతని తల్లిపేరు అతల్యా; ఈమె ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుమార్తె. అతడు అహాబు కుటుంబీకుల ప్రవర్తనను అనుసరించెను; అతడు అహాబు ఇంటి వారికి అల్లుడు.

ఇదంతా యెహూ కథకు ఏర్పాటును అందిస్తుంది. అతడు రంగం లోనికి ప్రవేశించినప్పుడు, అహాబు యెజెబెలు కుమారుడైన యెహోరాము ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలులో ఇంకా పరిపాలన చేస్తూ ఉన్నాడు. విగ్రహారాధన వలన తన తలిదండ్రులు ఎంత పాపం చేశారో, అంతే పాపం ఈ రాజు కూడ చేశాడు. దక్షిణ రాజ్యమైన యూదాలో, యువకుడైన అహజ్యా ఇటివలే రాజయ్యాడు. అహాబు యెజెబెలుల కుమార్తెయైన అతల్యాకు కుమారుడగుటవలన అతడు ఇశ్రాయేలు రాజైన యెహోరాముకు మేనల్లుడవుతాడు. ఈ బంధుత్వాన్ని బట్టి అతడు బయలు ఆరాధకుడయ్యాడు.

దేవుడు యెహూను పిలచిన సమయములో, ఈ ఇద్దరు రాజులు సిరియా రాజైన హజాయేలుతో యుద్ధం చేస్తున్నారు. ఇశ్రాయేలు రాజైన యెహోరాము యుద్ధములో గయపడి యెజ్రెయేలులో బాగుచేయించుకొంటున్నాడు. అతని మేనల్లుడు, యూదా రాజు అయిన అహజ్యా అతనిని దర్శించుటకు అక్కడకువెళ్లాడు (2 రాజులు 8:28, 29).

### అతని దైవ కార్యము

యెహూ రాజెలా అయ్యాడు? అతని కథ 2 రాజులు 9:1-10లో ప్రారంభమవుతుంది.

> అంతట ప్రవక్తయగు ఎలీషా ప్రవక్తల శిష్యులలో ఒకనిని పిలువనంపించి అతనితో ఇట్లనెను – నీవు నడుము బిగించుకొని యీ తైలపు గిన్నె చేత పట్టుకొని రామోత్గిలాదునకు పోయి అచ్చట ప్రవేశించినప్పుడు నింషీకి పుట్టిన యెహోషాపాతు కుమారుడైన యెహూ ఎక్కడనున్నాడని తెలిసికొని అతనిని దర్శించి, అతని సహోదరుల మధ్యనుండి అతనిని చాటుగా రప్పించి, లోపలి గదిలోకి అతనిని పిలుచుకొనిపోయి తైలపు గిన్నె తీసుకని అతని తలమీద తైలము పోసి – నేను నిన్ను ఇశ్రాయేలు మీద పట్టాభిషిక్తునిగా చేసితినని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పి, ఆలస్యము చేయక తలుపు తీసి పారిపొమ్ము.
>
> యౌవనుడైన ఆ ప్రవక్త పోవలెనని బయలు దేరి రామోత్గిలాదునకు వచ్చునప్పటికి సైన్యాధిపతులు కూర్చునియుండిరి. అప్పుడు – అధిపతీ, నీకొక సమాచారము తెచ్చితినని చెప్పగా యెహూ – యిందరిలో అది ఎవరిని గూర్చినదని అడుగగా అతడు – అధిపతీ నిన్ను గూర్చినదే అనెను; అందుకు యెహూ లేచి యింటిలో ప్రవేశించెను. అప్పుడు ఆ యౌవనుడు అతని తలమీద తైలము పోసి అతనితో ఇట్లనెను – ఇశ్రాయేలు దేవుడైన

> యెహోవా సెలవిచ్చునదేమనగా – యెహోవా జనులైన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా నేను నిన్ను పట్టాభిషిక్తునిగా చేయుచున్నాను. కాబట్టి నా సేవకులైన ప్రవక్తలను హతము చేసిన దానిని బట్టియు, యెజెబెలునకు ప్రతికారము చేయునట్లు నీవు నీ యజమానుడైన అహాబు సంతతివారిని హతము చేయుము. అహాబు సంతతివారందరును నశింతురు; అల్పులలోనేమి ఘనులలోనేమి అహాబు సంతతిలో ఏ పురుషుడును ఉండకుండ అందరిని నిర్మూలము చేయుము. నెబాతు కుమారుడైన యరొబాము కుటింబికులను నేను అప్పగించినట్లు అహాబు కుటింబికులను నేను అప్పగించుదును. యెజెబెలు పాతిపెట్ట బడక యెజ్రెయేలు భూభాగమందు కుక్కల చేత తినివేయబడును. ఆ యౌవనుడు ఈ మాటలు చెప్పి తలుపుతీసి పారిపోయెను.

ఈ పరిస్థితిని క్లుప్తంగా చెప్పాలంటే, యెహూ అహాబు కుటుంబికులను తుడిచివేసి, ఇశ్రాయేలు రాజగునట్లు దేవుని ద్వారా అభిషేకించబడ్డాడు.

యెహూ రాజవంశస్థుడు కాడు. అయన సైనిక అధికారి. దావీదు సంతానములో ఒకనిని యూదా సింహాసనముపై ఉండనిస్తానని దేవుడు దావీదుతో చేసిన వాగ్ధానమును నెరవేరుస్తుండగా, ఇశ్రాయేలులో పరిపాలన, రహస్య హత్యల ద్వారా క్రొత్త రాజులకో, క్రొత్త వంశాలకో ఎనిమిది సార్లు మారింది. ఇశ్రాయేలు రాజ్యములో, వాస్తవానికి అభిషేకింపబడిన వాడు యెహూ ఒక్కడే. ఏలీయా ద్వారా ఏర్పాటు చేయబడిన అభిషేకము, ప్రతీకాత్మక హెబ్రీ అభ్యాసంతో ఉంచుటలో దేవుని ఆత్మచేత[1] తనకివ్వబడిన పనికొరకు యెహూ కచ్చితంగా దావీదు పారంపర్యాన్ని అనుసరించాలని సూచిస్తుంది.

**అతని తక్షణ విధేయత**

ఒక ప్రత్యేకమైన పని దేవుని ద్వారా యెహూకు ఇవ్వబడినది: అది అహాబు కుటుంబమును నాశనము చేయుట. తనకు ఏమి చేయమని చెప్పబడినదో దానిని తక్షణమే చేయుటకు అతడు ప్రయాణమయ్యాడు. ఇశ్రాయేలు సైన్యములో ఇతర సైన్యాధికారుల సహాయాన్ని అతడు తీసుకొన్నాడు (కాబట్టి రాజకీయ అధికారం కూలద్రోయటం ప్రారంభించాడు 2 రాజులు 9:11–13). అతడు రథమెక్కి వెఱ్ఱిగా తోలూతూ యెజ్రెయేలుకు వెళ్లి; అక్కడ విగ్రహారాధికులైన ఇశ్రాయేలు యూదా ఇద్దరు రాజులను అనగా – అహాబు కుమారుడు మనుమని తన విల్లు అంబులు ఉపయోగించి చంపాడు (9:14–26, 27, 28). ఇశ్రాయేలు పట్టపుదేవియైన యెజెబెలును (9:30–37) కిటికిలోనుండి పడద్రోయమని ఆజ్ఞాపించాడు. సమరయలో ఉన్న అహాబు డెబ్బది మంది కుమారులను వధించమని అధికారిక పత్రము పంపించాడు (10:1–10).

“యెజ్రెయేలులో అహాబు కుటుంబికులలో మిగిలినవారినందరిని” యెహూ చంపాడు (10:11). అతడు సమరయకు పోవు మార్గమున అహజ్యా సంబంధికులను 42 మందిని పట్టుకొని “గొఱ్ఱె వెంట్రుకలు కత్తిరించు ఇంటి గోతి దగ్గర” చంపాడు (10:12–14). “అతడు షోమ్రోనుకు వచ్చి షోమ్రోనులో అహాబునకు శేషించియున్న వారినందరిని చంపెను” (10:17). ఆ తరువాత అతడు కపటోపాయాన్ని ఉపయోగించి, బయలు యాజకులను, ప్రవక్తలను మరియు ఆరాధికులనందరిని సమరయలో సమకూర్చి (10:18–27), అక్కడ వారినందరిని కత్తిచేత చంపించాడు.

ఈ హత్యలన్నిటి ఫలితమేమిటి? ఇశ్రాయేలునుండి యెహూ బయలును తుడిచివేశాడు (10:28).

**ఆతని పాక్షిక భంగపాటు**

యెహూ రాజ్యాన్ని గూర్చిన చివరి మాటలు ఈ సంగతిని తెలియజేస్తున్నాయి, అతడు బయలువాదాన్ని తుడిచివేసినప్పటికి, దాను బేతేలులో యరొబాము నిలువబెట్టిన బంగారు దూడల ఆరాధనను ముగించలేక పోయాడు. కాబట్టి, మనమిలా చదువుతాము, "అయితే ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైన యరొబాము చేసిన పాపములను యెహూయే మాత్రమును విసర్జించనివాడై ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నియమించిన ధర్మశాస్త్రమును పూర్ణహృదయముతో అనుసరించుటకు శ్రద్ధభక్తులు లేనివాడాయెను" (2 రాజులు 10:31).[2]

అయినప్పటికి, బయలు వాదాన్ని తుడిచిపెట్టుటలో దేవుని చిత్తాన్ని నెరవేర్చాడు గనుక, దేవుడు యెహూతో ఇలా అన్నాడు, "నీవు నీ హృదయాలోచన యంతటి చొప్పున అహాబు కుటుంబికులకు చేసి *నా దృష్టికి న్యాయమైన దానిని జరిగించి బాగుగా నెరవేర్చితివి* గనుక నీ కుమారులు నాల్గవ తరము వరకు ఇశ్రాయేలు రాజ్య సింహాసనం మీద ఆసీనులగుదురు" (10:30; నొక్కి చెప్పుతుంది). దేవుని వాగ్దానమును నెరవేర్చుటవలన యెహూ సంతతి మరొక నాలుగు తరాలు పరిపాలించారు:

*యెహోయాహాజు*, యెహూ కుమారుడు, యెహూ తరువాత రాజయ్యాడు (2 రాజులు 10:35).

*యెహోయాషు* (లేక యోవాషు), యెహోయహాజు కుమారుడు, అతని తరువాత రాజయ్యాడు (2 రాజులు 13:9).

*యరొబాము II*, యెహోయాషు కుమారుడు, అతని తరువాత రాజయ్యాడు (2 రాజులు 13:13; 14:16, 23).

*జెకర్యా*, యరొబాము II, కుమారుడు, అతని తరువాత రాజయ్యాడు (2 రాజులు 14:29; 15:8). ఆరు నెలలు పరిపాలించిన తరువాత ఇతడు షల్లూము చేత రహస్య హత్య కావింపబడ్డాడు (2 రాజులు 15:10). ఇంతటిలో యెహూ సంతానము నుండి వచ్చిన రాజుల వరుస అయిపోయింది.

## దేవుని కొరకు యెహూ చర్యలు

**ఆయన చర్యలను దేవుడు అనుమతించినట్లు రుజువు**

దేవుడు, ప్రవక్తయైన ఎలీషా ద్వారా యెహూ రక్తము చిందించు కార్యము ప్రారంభించబడినది (2 రాజులు 9:7-10). యెహూ రహస్య హత్యలు సాగిస్తూ ఉండగా, అతడు దేవుని కొరకు, ఆయన వాక్యము కొరకు ఆసక్తి కలిగి ఆ చర్యలు చేసినట్లు కనిపిస్తుంది మరియు అహాబు యెజెబెలుల మరణాలలో వారికి సంబంధించి దేవుని వాగ్దానమును నెరవేర్చినట్లు అతడు గుర్తించాడు (2 రాజులు 9:22; 9:25, 26; 9:36, 37). 2 రాజులు 10:17లో మనమిలా చదువుతాము, "అతడు షోమ్రోనునకు వచ్చి-షోమ్రోనుసో

అహాబునకు శేషించియున్న వారినందరిని చంపి, *ఏలీయాకు యెహోవా సెలవిచ్చిన మాట నెరవేర్చి,* అహాబును నిర్మూలము చేయు వరకు హతము చేయుట మానకుండెను" (నొక్కి చెప్పుచున్నది).

**అతని చర్యలను దేవుడెందుకు అనుమతించాడు**

"అంత రక్తము చిందించుట ఎంత సబబు? ఇది దేవుని చిత్తము ఎలా అవుతుంది?" అని అలోచించి మనం ఆశ్చర్యపోవచ్చును.

*యెహూ పని యొక్క అవసరత.* బయలు వాదానికి వ్యతిరేకంగా పోరాడక పోతే ఏమి జరిగిఉండేదో మనం ఊహించవచ్చును! ఉత్తర దక్షిణ రాజ్యాల రెండింటిలోని దేవుని ప్రజలందరూ, ప్రభువైన యెహోవా ఆరాధనను విసర్జించి బయలు ఆరాధనను అవలంభించే ప్రమాదం ఉంది. అది సంభవించినట్లయితే, ఆయనను అనుసరించే ప్రజల ద్వారా మెస్సీయను లోకములోనికి తీసుకు రావాలనే దేవుని సంకల్పము సాధింపబడేది కాదు. దావీదు సంతానము నుండి వచ్చు క్రీస్తు ద్వారా మానవజాతిని రక్షించాలన్న దేవుని ఉద్దేశము భంగపరచబడినట్లు కనిపించేది. అది జరుగుటకు దేవుడు అనుమతించడు; బయలు వాదము ఓడించబడాలి. ప్రజలు తరచుగా, "నిరాశా కాలాలు నిరాశా పరిమాణాలతో పిలువబడతాయి" అని చెబుతారు, మరియు హెబ్రీ రాజ్యాలలో కాలాలు నిరాశజనకంగా ఉన్నాయి! దేవుని ఆరాధన నిర్మూలింపబడినట్లు భయపెట్టబడినది, కాబట్టి బయలు ఆరాధనను నిర్మూలించుటకు తీవ్రపరిణామాలు అవసరమయ్యాయి.

*ఆలాంటి ఇతర సంఘటనలు.* యెహూ హత్యల గురించి మనం ఆశ్చర్య పడుతున్నప్పుడు, పాతనిబంధన కాలాలలో ఇతర సందర్భాలలో ఏమి జరిగిందో దానితో అతని చర్యలు సంబంధించి ఉంటాయని మనం గుర్తుంచుకోవాలి. ఎరికో పట్టణము పట్టబడినప్పుడు (యెహోషువ 6:21), దేవునికి విధేయత చూపి ఇశ్రాయేలీయులు పట్టణములో అందరిని చంపారు. అమాలేకీయులను సంపూర్ణంగా నాశనం చేయమని సౌలుకు చెప్పబడినది (1 సమూయేలు 15:3). దేవుడు జలప్రళయములో, నోవాహూ కుటుంబమును తప్ప మొత్తం ప్రపంచాన్ని నాశనం చేశాడు, మరియు సోదామ గొమెఱ్ఱాను అగ్నితో నాశనం చేశాడు. మోషే అహరోను నాయకత్వమునకు ఎదురు తిరిగినవారిని భూమి నెరవిచ్చి మ్రింగునట్లు చేశాడు, ఇతర తిరుగుబాటు దారులను పరలోకం నుండి వచ్చిన అగ్ని ద్వారా నాశనం చేశాడు (సంఖ్యాకాండము 16:31–35). మొదట జరిగిన సంఘటనలకు దీనిని జతచేయుటకు యెహూ ఆ పని చేశాడు.

**ఈనాడు అలాంటి దృష్టాంతాలు లేవు**

ఈ విధంగా దేవుడు తన చిత్తాన్ని ఇక ఎంత మాత్రమును మన మీద బలవంతంగా రుద్దడు. యేసు ఇలా అన్నాడు, "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు" (యోహాను 18:36). పౌలు ఇలా వ్రాశాడు, "మనము పోరాడునది శరీరులతో కాదు" (ఎఫెసీయులకు 6:12). క్రైస్తవ చరిత్రలో అనేకులు ఈ వాస్తవాన్ని తప్పుగా అర్థం చేసుకోలేదు లేక మరచిపోలేదు! కొన్ని గుంపులు క్రీస్తు మతములో తమకు తోచినట్లు, ఆయుధాల బలముతో క్రీస్తు పక్షముగా ముందుకు కొనసాగుటకు మరియు అవిశ్వాసులను భౌతిక శ్రమలతో

శిక్షించుటకు మరియు చంపుటకు రాజకీయ ప్రభుత్వాలతో కలిశారు. క్రైస్తవ యుగములో దేవుడు ఆ విధంగా పని చేయలేదు! యెహూ ఏమి చేశాడో, అది చేయుటకు అతనికి దేవుని ద్వారా అధికారమివ్వబడినది, ఈనాడు దేవుని పేరట అలాంటి చర్యలు చెపట్టువారికి దేవుని అనుమతి లేదు!

## మన కొరకు పాఠాలు

*దేవుని పని చేయుటకు ఆతురత కలిగియుండు.* దేవుని చిత్తము జరిగించుటకు యెహూ ఆతురత కలిగియున్నాడు. అతడు తన మనష్యులను తీసుకొని, ఎక్కడైతే యెహోరాము, అహజ్యా అను ఇద్దరు రాజులు కనుగొనబడతారో ఆ యెజ్రెయేలుకు రథము తోలుకొంటూ వెళ్లి పని ప్రారంభించాడు. యెహూ రాజ ప్రసాదమును సమీపిస్తూ ఉండగా, "కావలివాడు – వీడును వారిని కలిసికొని తిరిగిరాక నిలిచెను మరియు అతడు వెఱ్ఱి తోలడము తోలుచున్నాడు గనుక అది నింషీ కుమారుడైన యెహూ తోలడమువలెనే యున్నదనెను" (2 రాజులు 9:20).

అతడు "వెఱ్ఱి తోలడము తోలుతాడని," యెహూను గూర్చిన వాస్తవాన్ని మనం తెలికగా గుర్తుంచుకోవచ్చును. కారులు వెఱ్ఱితోలడము తోలుట ద్వారా మనం యెహూను అనుకరించ కూడదు; అయితే ఆయన మనకిచ్చిన పనిని చేయుటలో మనం ఆతురత కలిగియుండాలి! ప్రభువు పనికొరకు మనకు ఆసక్తి అవసరం, అది యెహూ ద్వారా తెలియజేయబడిన ఆసక్తిలా ఉండాలి.

ఫిలిప్పు ఒక అద్భుతమైన ఉదహరణ. ఇతియోపియ నపుంసకునకు బోధించుటకు అతడు దేవుని చేత పిలువబడినప్పుడు, ఇతియోపియుడు రథం తోలుకొంటూ దారివెంట పోవటం అతడు చూచాడు. "అప్పుడు ఆత్మ ఫిలిప్పుతో – నీవు ఆ రథము దగ్గరకు పోయి దానిని కలుసుకొనుమని చెప్పెను" (అపొస్తలులు కార్యములు 8:29). తరువాత, "ఫిలిప్పు దగ్గరకు పరుగెత్తుకొనిపోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా విని – నీవు చదువునది గ్రహించుచున్నావా? అని అడిగాడు" (అపొస్తలులు కార్యములు 8:30). అత్మ "వెళ్లు" అని చెప్పాడు, ఫిలిప్పు "పరుగెత్తాడు! దానికివ్వబడిన ఆజ్ఞకు విధేయత చూపినట్లు, మనము కూడ ప్రభువిచ్చిన ఆజ్ఞకు విధేయత చూపుటలో ఆసక్తి కలిగి ఉండాలి: *అతడు పరుగెత్తాడు!* దానికి సమానంగా మనం చేయాలి. మనం మంచి ఆలోచనలను ప్రక్కన పెట్టి, ప్రభువు మనం చేయాలని మనకిచ్చిన పనులను నరవేర్చుటలో ఆతురత కలిగి యుండాలి. ముఖ్యముగా, మన బంధువులకు, స్నేహితులకు సువార్త ప్రకటించుటలో ఆతురత కలిగి ఉండాలి. యేసు మాటలు గుర్తుంచుకో: "ఇంకా నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అది ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను" (యెహోను 4:35). సమయము సంకుచితము. యెహూ దేవునికి విధేయత చూపుటలో ఆతురత కలిగియున్నట్లు, మనము గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో అతురత కలిగి యుండవలసిన అవసరం ఉంది!

*సంపూర్ణముగా దేవునికి విధేయత చూపించు.* యెహూ రాచరికము నుండి మనము గర్తుంచుకొనవలసిన రెండవ పాఠము, మనము దేవుని పూర్తిగా అనుసరించాలి. ఆయన

ఆజ్ఞలు నెరవేర్చుట ద్వారా యెహూ దేవుని సంతోషపరిచాడు. అయినప్పటికి, అతడు దేవునికి పూర్తి విధేయత చూపుటలో తప్పిపోయాడు. మనం తప్పిపోకుండ ఉండుటకు మన శక్తి కొలది ప్రయత్నిద్దాము. మనము దేవుని ఆజ్ఞలన్నిటిలో ఆసక్తిగా ఉండుటకు పోరాడుదాము మరియు ఒక విషయంలోనే మరొక దానిలోనో మనం అవిధేయతవలన తప్పిపోయి మనకు మనం ఎప్పటికి సాకులు చెప్పుకోకూడదు. ఉదాహరణకు, "నేను తరచుగా సంఘానికి వెళ్లలేక పోతున్నానని నాకు తెలుసు, అయితే లోకం నుండి మచ్చలేనివాడిగా నన్ను నేను పరిశుద్ధముగా ఉంచుకొనుటను గూర్చి చాలా ఆసక్తి కలిగి ఉన్నాను" లేక "నేను దేవుని కొరకు ఏ పని చేయలేక పోవచ్చును, కాని నేను దాతృత్వము కలిగి ఇస్తాను" అని మనమెప్పటికి చెప్పకూడదు. మనమేమి చేయాలని దేవుడు కోరుకొంటున్నాడో ఆ ప్రతిది మన పూర్ణ హృదయముతో చేయుటకు ప్రయత్నించాలి.

సహజముగానే మనమందరం కొన్ని సార్లు తప్పిపోతాము (రోమీయులకు 3:23). పాపం లేకుండ ఎవరూ జీవించలేరు; మనము పాపము చేయలేదని చెప్పుకొనిని యెడల మనము అబద్ధికులము మరియు దేవుని అబద్ధికుని చేసినవారమవుతాము (1 యోహాను 1:8, 10). మనము పాపము చేసినప్పుడు క్షమింపబడతాము అనేది శుభవార్త. క్రీస్తు రక్తము ద్వారా దేవుడు క్షమిస్తాడు (1 యోహాను 1:7). మనము క్రైస్తవులముగా, "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9).

దేవుని పిల్లలముగా క్షమింపబడుటకు, మన పాపముల నిమిత్తం మారు మనస్సు పొందుట ద్వారా పాపక్షమాపణ కొరకు ఆయనకు ప్రార్థించుట ద్వారా (అపొస్తలుల కార్యములు 8:22), దేవుని వైపునకు తిరగాలి. మనమలా చేసినప్పుడు, ఆయన మనలను క్షమిస్తాడని మనం నమ్మవచ్చును. అయినప్పటికి, మన పాపముల విషయంలో జాగ్రత్త తీసుకొనుటలో మనం ఆతురత కలిగి ఉండవలసిన అవసరం ఉంది!

జీవితం సంకుచితం మరియు అశాశ్వితం; మరణం ఎప్పుడైనా రావచ్చును. క్రీస్తు కొరకు ఆతురత కలిగి ఉండు. సువార్తకు విధేయత చూపుటకు ఇది నీ చివరి అవకాశమని, నీకెప్పటికి తెలియకపోవచ్చును. "ఆయన కొరకు త్వర పడుము"[3] అని ఒక పాట చెబుతున్నట్లు ఎందుకు చేయకూడదు?

---

సూచనలు

[1]Donald Wiseman, *1 & 2 Kings: An Introduction & Commentary,* Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 218-19. [2]బయలు ఆరాధనను తుదముట్టించు ప్రయత్నముల కొరకు యెహూ బహుమతి పొందుతుండగా, అతడు రక్తం చిందించినందుకు శిక్షింపబడ్డాడు కూడ (చూడు హోషియా 1:4). [3]Palmer Hartsough, "I Am Resolved," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).